మన విశ్వం

నక్షత్ర మండలాలు

1. భూమి, అంతరిక్షాన్ని కలిపి ఏమంటారు?

జ. విశ్వం/స్పేస్

2. భూమి, భూవాతావరణం తప్ప మిగిలిన ప్రదేశం?

జ. అంతరిక్షం

3. సూర్యుడు భూమికి సమీపంలో ఉన్న?

జ. పెద్ద నక్షత్రం

4. సూర్యుడు, గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్స్ అన్నింటిని కలిపి ఏమంటారు?

జ. సౌర కుటుంబం

5. గ్రహాలన్నీ సూర్యుని చుట్టూ తిరిగే మార్గం?

జ. దీర్ఘవృత్తాకార కక్ష్య

6. నక్షత్రాలు కాంతిని, ఉష్ణశక్తిని విడుదల చేయడానికి కారణం?

జ. స్వయం ప్రకాశకాలు

7. గ్రహాల చుట్టూ పరిభ్రమించే వాటిని ఏమంటారు?

జ. ఉపగ్రహాలు

8. నక్షత్రాల్లోని పదార్థం ఉండే స్థితి?

జ. వాయు స్థితిలో ఉంటుంది

9. ఉష్ణోగ్రత చాలా ఎక్కువగా ఉండడం వల్ల హైడ్రోజన్ పరమాణువులు ఒక దానికొకటి ఢీ కొట్టి హీలియం పరమాణువులుగా మారే ప్రక్రియ?

జ. కేంద్రక సమ్మేళనం

11. భూమి సూర్యుని చుట్టూ తిరగడానికి పట్టే కాలం(పరిభ్రమణ కాలం)?

జ. 365 1/4 రోజులు

12. భూ ఆత్మభ్రమణకాలం ?

జ. 23 గంటల 56 నిమిషాల 04 సెకన్లు

13. చిన్న చిన్న నక్షత్ర సముదాయాలను ఏమంటారు?

జ. నక్షత్ర మండలాలు

14. రాశి చక్రంలో ఉండే నక్షత్ర మండలాలు ?

జ. రాశి గుర్తులు

15. రాశి గుర్తుల సంఖ్య?

జ. 12

16. ప్రస్తుతం శాస్త్రజ్ఞులు అధ్యయనం చేసిన రాశుల సంఖ్య?

జ. 88

17. పెద్ద నక్షత్ర రాశి?

జ. హైడ్రా

18. హైడ్రా నక్షత్రరాశిలో పెద్ద నక్షత్రాల సంఖ్య?

జ. 78

19. భూమి ఉత్తర ధృవానికి ఎదురుగా ఉండేది? .

జ. ధ్రువ నక్షత్రం

20. ధ్రువ నక్షత్ర స్థానాన్ని వేటి సాయంతో గుర్తించొచ్చు?

జ. సప్తర్షి మండలం

21. తోకచుక్కల తోక భాగంలో వాయువులుండడానికి కారణం?

జ. సూర్యుని వేడి వల్ల

22. 1986లో కన్పించిన హేలీ తోకచుక్క ఎన్ని సంవత్సరాలకోసారి కనిపిస్తుంది?

జ. 76 సంవత్సరాలకోసారి

23. 1994 జూలైలో బృహస్పతిని ఢీకొట్టిన తోకచుక్క?

జ. షూమేకర్-లెవీ-9

24. ప్లానెట్ అంటే?

జ. సంచరించేది

25. గ్రహాల్లో పెద్దది గురుడు అయితే చిన్నది?

జ. బుధుడు

26. ఏ గ్రహం చుట్టూ అందమైన వలయాలు కన్పిస్తాయి?

జ. శని గ్రహం

27. శని గ్రహానికి ఉన్న ఉప గ్రహాల్లో పెద్దది?

జ. టైటాన్

28. చంద్రుడు ఓసారి తన చుట్టూ తాను తిరగడానికి 29 1/2 రోజులు పడితే, భూమి చుట్టూ తిరగడానికి చంద్రునికి పట్టే కాలం?

జ. 29 1/2 రోజులు

29. భూమి మీద ఉన్న వస్తు భారంలో చంద్రుని మీద వస్తు భారం ?

జ. 1/6 వ వంతు

30. చంద్రగోళం, భూగోళంలో ఎన్నో వంతు?

జ. 50వ వంతు

31. అంతరిక్షంలో ఉండే ధూళి, వాయు మేఘాలు?

జ. నిహారికలు

32. నక్షత్రాల మధ్య గురుత్వాకర్షణ శక్తి వల్ల అవి గుంపులుగా ఉంటాయి. ఒక్కో నక్షత్రాల గుంపునీ ఏమంటారు?

జ. నక్షత్ర వీధి/నక్షత్ర పుంజం/నక్షత్ర ద్వీపం/గెలాక్సీ

33. భూమికి అత్యంత సమీపంలోని నక్షత్రానికి – భూమికి మధ్య దూరం(సూర్యుడు–భూమికి మధ్య దూరం)?

జ. 14,95,98,500 కి.మీ.

లేదా

1.5×10^{11} మీ.(సుమారు 15 కోట్ల కి.మీ.)

34. కాంతి కిరణం సెకను కాలంలో ప్రయాణించే దూరం?

జ. 3 లక్షల కిలో మీటర్లు

35. కాంతి సంవత్సర కాలంలో శూన్యంలో ప్రయాణించే దూరం?

జ. కాంతి సంవత్సరం

36. కాంతి సంవత్సరం?

జ. 9.3×10^{15} మీటర్లు

లేదా

6.33×10^{4} A.U

37. సూర్యునికి, భూమికీ మధ్య దూరాన్ని ఏమంటారు?

జ. ఖగోళ ప్రమాణం(ఆస్ట్రనామికల్ యూనిట్)

38. ఆస్ట్రనామికల్ యూనిట్ విలువ?

జ. 1.496×10^{11} మీటర్లు

39. దూరానికున్న ప్రమాణాలన్నింటిలోనూ పెద్దది?

జ. పార్‌సెక్

40. పార్‌సెక్ విలువ ఎన్ని కాంతి సంవత్సరాలకు సమానం?

జ. 3.26 కాంతి సంవత్సరాలు